క్లుప్తంగా

బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ



పరామర్శిస్తున్న జీవన్‌రెడ్డి, లక్ష్మణ్‌కుమార్

పెగడపల్లి: మండలంలోని లింగాపూర్‌లో తూకుంట్ల రామ్‌చందర్‌రావు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్ బాధిత కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. వారి వెంట గొల్లపల్లి, పెగడపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములుగౌడ్, నిశాంత్‌రెడ్డి, లింగాపూర్, బతికపల్లి గ్రామాల సర్పంచులు శోభారాణి, శంకర్, నాయకులు పూసల తిరుపతి, సుధీర్, దిలీప్ తదితరులు ఉన్నారు.

దళారులకు డబ్బులు ఇవ్వొద్దు

రాయికల్: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలతో అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని, దళారులను నమ్మి ఎవరికీ డబ్బులు ఇవ్వొద్దని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ రూపొందించిన పోస్టర్ శనివారం వాట్సాప్‌లో చెక్కర్లు కొడుతోంది. ప్రభుత్వ పథకాల్లో లబ్ధిదారుల ఎంపిక విషయంలో కొంత మంది మధ్యవర్తులు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వస్తుండటంతో ఏకంగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఎవరికి డబ్బులు ఇవ్వొద్దని రూపొందించిన పోస్టర్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

వర్షాలకు కూలిన ఇండ్లు

పెగడపల్లి: నాలుగు రోజులుగా కురిసిన వర్షానికి మండలంలోని వివిధ గ్రామాల్లో రెండు ఇళ్లు కూలాయి. రాజరాంపల్లి గ్రామానికి చెందిన గర్శకుర్తి నర్సమ్మ, బతికపల్లి గ్రామానికి చెందిన శ్రీరామ్ బీమయ్యకు చెందిన ఇళ్లు శుక్రవారం రాత్రి కూలినట్లు తహసీల్దార్ కృష్ణచైతన్య తెలిపారు. కూలిన ఇళ్లను ఆర్ఐలు అనిల్, శ్రీనివాస్ పరిశీలించారు. వారివెంట సర్పంచులు శోభారాణి, సత్తమ్మ ఉన్నారు.

బురద రోడ్డుపై నాటేసి నిరసన



నిరసన తెలుపుతున్న టీజేఎస్ నాయకులు

ఇబ్రహీంపట్నం: మండలకేంద్రంలోని 4వ వార్డులో బురదమయమైన రోడ్డుపై తెలంగాణ జనసమితి పార్టీ మండల అధ్యక్షుడు కంతి రమేశ్ ఆధ్వర్యంలో వరినట్లు వేసి నిరసన తెలిపారు. వార్డుల్లో రోడ్లు బురదమయమై వాహనదారులు, గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీజేఎస్ మండల ప్రధాన కార్యదర్శి కలాల ప్రవీణ్, నాయకులు నాచుపెల్లి తిరుపతి, పెద్ద బొడ మల్లయ్య, గంగాధర్,రంజిత్, రాకేష్, సిద్దు, రోహిత్, నిఖిల్, నితీశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవోకు సీనియర్ సిటిజెన్స్ సన్మానం



ఆర్డీవోను సన్మానిస్తున్న నాయకులు

కోరుట్ల: కోరుట్ల ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన సోమ రాజేశ్వర్‌ను శనివారం సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ పిలుపు పత్రికలు, వయోధికుల చట్టం పుస్తకాలను ఆర్డీవోకు బహూకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వయోవృద్ధుల కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 14567 ను ఏర్పాటు చేశారని సమస్యలుంటే టోల్‌ఫ్రీ నంబర్కు కాల్ చేయవచ్చన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, మెట్‌పల్లి, కోరుట్ల అధ్యక్షులు ఒజ్జల బుచ్చిరెడ్డి, పబ్బా శివానందం, నాయకులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు

రాయికల్: పట్టణ శివారులో రామాజీపేట వెళ్లే దారిలో నూతనంగా నిర్మిస్తున్న వంతెనపై శనివారం కురిసిన వర్షంతో రాకపోకలు నిలిచిపోవడంతో వెంటనే మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, కౌన్సిలర్లు తురగ శ్రీధర్‌రెడ్డి, మహేశ్‌గౌడ్, హుస్సేన్‌లు నూతన వంతెనపై రాకపోకలను ప్రారంభించి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూశారు.

వాడీవేడిగా సర్వసభ్య సమావేశం

- సభ్యులు..అధికారుల మధ్య వాగ్వాదం
- అధికారుల తీరుపై సభ్యుల ఆగ్రహం
- ప్రజాప్రతినిధులు సమాచారం ఇవ్వడం లేదని ఎంపీడీవో ఆవేదన



సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మిట్టపల్లి విమల, అధికారులు

మల్యాల: అధికారులు సర్వసభ్య సమావేశానికి రావడం లేదని ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ మిట్టపల్లి విమల అధ్యక్షతన శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం వాడీవేడిగా సాగింది. అధికారులు ఇష్టారాజ్యంగా విద్యుత్ స్తంభాల కింద మొక్కలు పెడుతూ.. డబ్బు వృథా చేస్తున్నారని సభ్యులు అన్నారు. అధికారులు ఎమ్మెల్యే చెప్పినా పని చేయడం లేదని ఆరోపించారు. సమావేశానికి తహసీల్దార్ రాకుండా జూనియర్ అసిస్టెంట్ హాజరు కావడంపై ఎంపీపీ విమల అసహనం వ్యక్తం చేశారు. మద్దుట్లలో క్రీడా ప్రాంగణం బోర్డు కూడా ఏర్పాటు చేయకుండానే డబ్బులు తీసుకున్నారని నూకపల్లి పాక్స్ చైర్మన్ బోయినపల్లి మధుసూదన్ ప్రశ్నించారు. ఉపాధిహామీ కూలీలకు డబ్బులు రావడం లేదని వైఎస్ ఎంపీపీ పోతాని రవి ప్రశ్నించారు. ముత్యంపేటలో ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించాలని సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి కోరారు. బల్వంతాపూర్‌లో మహిళా సంఘాల నాయకురాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని ఫిర్యాదు చేసినా సర్పంచ్ రమేశ్ ఏపీఎం రాజయ్యను నిలదీశారు. బల్వంతాపూర్‌లో రోడ్డు గుంతలు పడి అధ్వాన్నంగా తయారైందని, రోడ్డు మంజూరైనా ఎందుకు పనులు ప్రారంభించడం లేదని సభా దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే, ఎంపీ, ఇతర ప్రజాప్రతినిధులు వచ్చినప్పుడు సర్పంచులు తమకు కూడా సమాచారం ఇవ్వడం లేదని ఎంపీడీవో వేంకటేశం ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ టీచర్లు ఇంటింటి సర్వేకు సహకరించడం లేదని ఎంపీడీవో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఎల్‌వో విధుల్లో కొంతమంది ఉన్నారని, సమన్వయంతో పనులు చేయాలని తాము కూడా చెబుతున్నామని సూపర్‌వైజర్లు వివరించారు. ఎమ్మెల్యే చెప్పినా వినరా.. ప్రజల అవసరాలు పట్టించుకోరా.. ప్రజల అవసరాల కోసం ధర్నా చేయమంటారా అంటూ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్ రామన్నపేట ఏఈఈ శ్రీనివాస్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో ఎంపీపీ పోతాని రవి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఎంఈఓ శ్రీనివాస్, ఈఈ రామారావు, ఏఈఈ కొమ్ము కమలేశ్వర్, శ్రీనివాస్, ఏవో చంద్రదీపక్, ఏఈఈ జ్ఞానేశ్వర్, ఇబ్రహీం, హరి, వేంకటేశ్, డాక్టర్ మౌనిక, ప్యాక్స్ చైర్మన్ రాంలింగారెడ్డి, పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వేడుకోలు



సీఎం చిత్రపటానికి దండాలు పెడుతున్న కార్మికులు

ఇబ్రహీంపట్నం: తమ సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె 17 వ రోజుకు చేరుకుంది. శనివారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి దండాలు పెడుతూ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది సంఘం మండల అధ్యక్షుడు జగన్, కార్మికులుపాల్గొన్నారు.

కథలాపూర్: మేడిపెల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు శనివారం నిరసన తెలిపారు. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని నినదించారు. నిర్లక్ష్యం చేస్తే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు.

పారిశుధ్య కార్మికులకు ఆదివాసుల సంఘీభావం

రాయికల్: తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేపట్టిన కార్మికులకు శనివారం ఆదివాసీ సంక్షేమ సంఘం సభ్యులు సంఘీభావం ప్రకటించారు. ఆదివాసి దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కుర్సెంగ వేణు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలి

మెట్‌పల్లి: గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని సుప్రీంకోర్టు న్యాయవాది కొమొరెడ్డి కరం కోరారు. పట్టణంలో కార్మికుల సమ్మె శిబిరాన్ని శనివారం కాంగ్రెస్ నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వాకిట సత్యం రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అవసరమైతే సీఎంతోనైనా మాట్లాడుతా

మల్యాల: పారిశుధ్య కార్మికుల సమస్యలు తీర్చాలని, అవసరమైతే సీఎం కేసీఆర్‌తోనైనా మాట్లాడుతానని ఎంపీపీ మిట్టపల్లి విమల అన్నారు. సర్వసభ్య సమావేశం అనంతరం పారిశుధ్య కార్మికుల దీక్షా శిబిరం వద్దకు వెళ్లి, కార్మికులతో మాట్లాడారు. కార్మికులు చేస్తున్న పనులకు సెల్యూట్ చేయాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాల్సిందేనని అవసరమైతే కేసీఆర్‌తో మాట్లాడటానికైనా సిద్ధమేనని ఎంపీపీ విమల అన్నారు.

'కార్మికుల సమస్యలు పట్టని మంత్రి'



సమ్మెకు మద్దతుగా దీక్షలో కూర్చున్న బీఎస్పీ నాయకులు

వెల్గటూర్: పంచాయతీ కార్మికులు 17 రోజులుగా సమ్మె చేస్తున్నా మంత్రి కొప్పుల ఈశ్వర్ కార్మికుల వైపు కన్నెత్తి చూడడం లేదని, కార్మికుల సమస్యలు మంత్రికి కనబడడం లేదని ధర్మపురి నియోజకవర్గ బీఎస్పీ ఇన్‌చార్జి నక్క విజయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో కార్మికులు చేపట్టిన వంటావార్పు కార్యక్రమంలో పాల్గొని, వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కార్మికుడిగా పనిచేసిన కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయ్యాక కార్మికులను మరిచిపోవడం శోచనీయమన్నారు. పదవులు శాశ్వతం కాదని, ఓట్లు వేసి గెలిపించిన ప్రజలు ముఖ్యమన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ వెల్గటూర్ మండల అధ్యక్షుడు బచ్చల స్వామి, అధ్యక్షుడు గజ్జెల స్వామి, కల్లెపల్లి తిరుపతి, ఉపాధ్యక్షుడు నక్క రాజేందర్, నాయకులు పాల్గొన్నారు.

బుగ్గారం: పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని బీఎస్పీ ధర్మపురి నియోజకవర్గ ఇన్‌చార్జి నక్క విజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న కార్మికులకు సంఘీభావం ప్రకటించారు. ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని అన్నారు. కార్యక్రమంలో గజ్జెల స్వామి, బచ్చల స్వామి,కల్లెపెల్లి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

నీటమునిగిన పంట పొలాలు



కొట్టుకుపోయిన కోనాపూర్ అప్రోచ్ రోడ్డు



జలమయమైన కథలాపూర్ జూనియర్ కాలేజీ రోడ్డు



గండి పడిన వాల్గొండ జగ్గ చెరువు

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలంతో పాటు, అర్బన్ మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. శుక్రవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు హన్మాజీపేట శివారుతో పాటు, బాలపల్లి శివారులో జెల్లకుంట నీటిమట్టం పూర్తిస్థాయిలో నిండి పంట పొలాలు నీటమునిగాయి. బొల్లెవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది.

వేములకుర్తిలో తెగిన తుమ్మల కుంట చెరువు

ఇబ్రహీంపట్నం: నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు యామాపూర్, ఫకీర్‌కొండాపూర్ మధ్యన గల రొడ్యాం పైనుంచి పొంగి ప్రవాహిస్తుండటంతో రాకపోకలు నిలిచిపోయి వేములకుర్తిలోని తుమ్మలకుంట తెగిపోయింది.

కథలాపూర్: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్‌స్కూల్ రోడ్డు శనివారం జలమయమయ్యాయి. అదే ప్రాంతంలో ఉన్న 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద వర్షపునీరు నిల్వడంతో అటువైపు వెళ్లడానికి అధికారులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

రాయికల్: మండలంలోని సింగరావుపేట, మైతాపూర్, రామాజీపేట కల్వర్టులపై ఉధృతంగా వర్షపునీరు ప్రవహించడంతో రాకపోకలు స్తంభించిపోయాయి.

మల్లాపూర్: మండల వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో చెరువులు, కుంటలు పూర్తిగా నిండిపోయి మత్తడిపై నుండి దుంకుతున్నాయి. వాల్గొండ శివారులో జగ్గ చెరువుకు గండి పడడంతో ఆయకట్టు కింద సుమారు 500 ఎకరాలకు తీరని నష్టం వాటిల్లనుందని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం ఉదయం నుంచి శనివారం ఉదయం వరకు మండల వ్యాప్తంగా 7.20 సెం.మీ.ల వర్షం కురిసిందని ఏఎస్‌వో శ్రీనివాస్ తెలిపారు. మల్లాపూర్‌లో మోడల్‌స్కూల్ రోడ్డు కోతకు గురై ప్రమాకరంగా మారడంతో పాటు సార లక్ష్మీ అనే మహిళ ఇల్లు కూలిపోయింది. చెరువులు, కుంటలు నిండి ప్రమాదకరంగా మారడంతో అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ రవీందర్, ఎస్సై ప్రజలను కోరారు.

సారంగాపూర్: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాలకు శనివారం కూడ రాకపోకలు నిలిచిపోగా, సారంగాపూర్ మండలంలో రెండు, బీర్‌పూర్ మండలంలో ఒక ఇళ్లు కూలిపోయాయి. జగిత్యాల–సారంగాపూర్ మధ్య ప్రధానరహదారిపై కోనాపూర్ గ్రామ శివారుల్లోని వాగుపై ఏర్పాటు చేసిన అప్రోచ్‌రోడ్డు కొట్టుకుపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

ఉపాధిహామీలో పండ్లతోటల పెంపకం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

జగిత్యాలరూరల్: ఉపాధిహామీ పథకంలో పండ్లతోటల పెంపకం చేపట్టాలని ఎంపీడీవో రాజేశ్వరి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఉపాధిహామీ పథకంలో పండ్ల తోటల పెంపకం చేపట్టేలా రైతులకు అవగాహన కల్పించాలని, ఉపాధిహామీ సిబ్బందికి హార్టికల్చర్ అధికారులకు, ఐకేపీ సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఉపాధిహామీ పథకంలో రైతులు పండ్ల తోటలు పెంచుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు. కూలీల వేతనాలతో పాటు, మొక్కలకు కూడా ఉపాధిహామీలో ఆర్థిక సాయం అందిస్తామని పేర్కొన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవిబాబు, ఏపీవో గంగలక్ష్మణ్, ఏపీఎం గంగాధర్, ఏఈవో, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకానికి రైతులను ప్రోత్సహించాలి

కథలాపూర్: గ్రామాల్లో పండ్ల తోటల పెంపకానికి రైతులను ప్రోత్సహించాలని ఎంపీడీవో జనార్దన్ అన్నారు. శనివారం కథలాపూర్ రైతు వేదికలో ఉపాధిహామీ, వ్యవసాయ, ఉద్యానవన, సెర్ప్ అధికారులకు పండ్ల తోట పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. చిన్న సన్న కారు రైతులు పండ్ల తోటలు పెంచితే ప్రభుత్వం రాయితీ ఇస్తుందన్నారు. మండలంలో 112 ఎకరాల్లో పండ్ల తోటలు సాగు చేయించాలన్నది లక్ష్యమన్నారు. సమావేశంలో ఎంపీవో గంగాధర్, ఏవో యోగితా, ఏపీఎం నరహరి, ఏపీవో రాజేందర్ పాల్గొన్నారు.

26న పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర



వినతిపత్రం ఇస్తున్న సీపీఎస్ ఉద్యోగులు

ధర్మపురి: జిల్లా కేంద్రంలో ఈనెల 26న చేపడుతున్న పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలని సీపీఎస్ నాయకులు శనివారం పిలుపునిచ్చారు. పాతపెన్షన్ సంకల్ప రథయాత్రపై సీపీఎస్ నాయకులు ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం, రక్షకభట కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందించారు. సమస్యల పరిష్కారం కోసం సీపీఎస్ ఉద్యోగులు చేపడుతున్న సంకల్ప రథయాత్రను భారీగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎస్ నాయకులు కనపర్తి సంతోష్, చల్ల కృష్ణ, బండారి సతీశ్, రాజేశ్, కాశెట్టి వెంకటరమణ పాల్గొన్నారు.

'సేవను రాజకీయ కోణంలో చూడడం సరికాదు'

ధర్మపురి: స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను రాజకీయ కోణంలో చూడడం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి తగదని ఎల్ఎం కొప్పుల సోషల్ సర్వీస్ కో–ఆర్డినేటర్ మామిడాల రవీందర్, కుసుమ అన్నారు. ధర్మపురిలో ఇటీవల జీవన్‌రెడ్డి చేసిన ఆరోపణలపై మాట్లాడారు. ఎల్ఎం కొప్పుల సోషల్ సర్వీస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా గురించి జీవన్‌రెడ్డి తప్పుగా మాట్లాడడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా వివిధ ఆర్గనైజేషన్లతో కలిసి చేస్తున్న సేవా కార్యక్రమాలను విమర్శించడం ఆయన స్థాయికి తగ్గ పని కాదని హితవు పలికారు. సమావేశంలో శంకర్, నక్క రాజు, గంగాధర్, రాజేశం, స్వేచ్ఛ, సుమలత పాల్గొన్నారు.

సీఐని కలిసిన మున్నూరుకాపు నూతన కార్యవర్గం



సీఐని సన్మానిస్తున్న నాయకులు

ధర్మపురి: ఇటీవల ఎన్నికైన పట్టణ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం శనివారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమణమూర్తిని మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన అధ్యక్షుడు చీపిరిశెట్టి రాజేశ్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐని సన్మానించారు. నూతన కార్యవర్గానికి సీఐ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడి జన్మదిన వేడుకలు

మల్యాల: మండలం కేంద్రంతోపాటు మల్యాల అడ్డ రోడ్డు వద్ద బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, మొక్కలు నాటారు.

కథలాపూర్: ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలు కథలాపూర్, మేడిపెల్లి మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ నాయకులు శనివారం నిర్వహించారు. కేకులు కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ హరిచరణ్‌రావు, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు గడీల గంగప్రసాద్, క్యాతం సత్తిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందిస్తున్న దాతలు

కథలాపూర్: మండలంలోని అంబారిపేట కొచ్చగుట్ట తండాలో సేవాలాల్ మహరాజ్ ఆలయ నిర్మాణానికి మండల బీఆర్ఎస్ నాయకులు గడ్డం భూమారెడ్డి, ఆయన కుమారుడు సీడ్స్ ఆర్గనైజర్ గడ్డం దివాకర్‌రెడ్డి శనివారం రూ. 50 వేలు విరాళం అందించారు. గిరిజన సంఘం నాయకుల కోరిక మేరకు ఆలయం నిర్మాణానికి విరాళం అందించామని తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు భూమారెడ్డిని, దివాకర్‌రెడ్డిని సన్మానించారు.

సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠ



బోనాలతో ఊరేగింపుగా వస్తున్న గిరిజనులు

కథలాపూర్: మండలంలోని అంబారిపేట గిరిజన తండాలో కొత్తగా నిర్మించిన శ్రీ సేవాలాల్ మహరాజ్ ఆలయంలో శనివారం విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు నిర్వహించారు.. ప్రత్యేక పూజలు చేసి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, సర్పంచ్ గోపు శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ నరేశ్ నాయక్, గిరిజన సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

మహిళలు కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్సై

మల్యాల: మహిళలు కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకుని, ఆర్థికంగా ఎదగాలని ఎస్సై కుమారస్వామి అన్నారు. మండలంలోని తాటిపల్లిలో శనివారం ఫాతిమానగర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాన్ని ఎస్సై కుమారస్వామి, ఫౌండేషన్ డైరెక్టర్ ప్రీతి ప్రారంభించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబానికి ఆసరాగా ఉండడంతోపాటు, సమాజాభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బింగి జ్యోత్స్న, ఎంపీటీసీ దొంగ అనిత, ఫౌండేషన్ ప్రతినిధులు సీఏ రజని పాల్గొన్నారు.

సీఎమ్మార్ఎఫ్ చెక్కు అందజేత

కథలాపూర్: మండలంలోని తక్కళ్లపెల్లిలో కొత్రి నర్సు అనే మహిళకు మంజూరైన రూ. 56 వేల సీఎమ్మార్ఎఫ్ చెక్కు శనివారం బీఆర్ఎస్ నాయకులు అందించారు. కార్యక్రమంలో నాయకులు ఎం.డీ ఇర్ఫాన్, జిల్లా రాజు, ఏనుగు ఆదిరెడ్డి తెలిపారు.

రక్తదానం చేసిన కానిస్టేబుల్

జగిత్యాలక్రైం: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో బీట్‌బజార్ ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి రక్తహీనతతో బాధపడుతుండగా అత్యవసరంగా రక్తం అవసరముండటంతో జగిత్యాల పట్టణ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ జీవన్ రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

కోరుట్ల: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పట్టణ ఏఐఎంఐఎం అధ్యక్షుడు 4వ వార్డు కౌన్సిలర్ ఎండీ సాబీర్ అన్నారు. పట్టణంలోని 4వ వార్డులో శనివారం మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ వాటిని సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ రేష్మాఫర్ జీనా, రఫి, రహమాన్, రహీం, జావెద్, జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

అంటువ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

బుగ్గారం: ప్రజలు అంటువ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని బుగ్గారం సర్పంచ్ మూల సుమలత అన్నారు. గ్రామంలో మురుగు కాల్వలు ,మంచినీటి బావులను సిబ్బందితో కలిసి శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా మంచినీటి బావులలో బ్లీచింగ్ చేయించి చెడిపోయిన మోటారును రిపేరు చేయించారు. వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు.కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ మూల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ కేజీవీల్స్‌తో రోడ్డుపై తిరిగితే చర్యలు

మల్యాల: మండలంలోని రోడ్లపై ట్రాక్టర్లు కేజీవీల్స్‌తో తిరిగితే డ్రైవర్‌తోపాటు, ట్రాక్టర్ ఓనర్‌పై కేసు నమోదు చేస్తామని మల్యాల ఎస్సై అశోక్ తెలిపారు. రోడ్డుపై కేజీవీల్స్‌తో ట్రాక్టర్లు వెళ్తే రోడ్డు దెబ్బతింటుందని, తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

దాశరథి జయంతి

జగిత్యాల: దాశరథి జయంతిని పురస్కరించుకుని చుక్కరామయ్య స్పేస్ పాఠశాలలో శ్రీశ్రీ కళావేదిక జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి సినీసాహిత్యంలో తెలుగు, యాస భాషతో తనదైన శైలిలో సినీగీతాల రచనలు చేశారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చోశేశ్వర్, కట్ట వేణు, గంగాధర్, సుధీర్, సాహితి అభిమానులు పాల్గొన్నారు.

కొండగట్టులో ఆండాళ్ తిరునక్షత్ర పూజలు

కొండగట్టు: కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం గోదాదేవి ఆండాళ్ తిరునక్షత్ర పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు ఆలయ మంటపంలో గోదాదేవికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు జరిపారు. కార్యక్రమంలో ఈవో, అర్చకులు పాల్గొన్నారు

నూతన కమిటీ ఎన్నిక

వెల్గటూర్: మండలంలోని కప్పారావుపేట మాదిగ కుల సంఘ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా గాజుల బానేశ్, ఉపాధ్యక్షులుగా ఆరెపెల్లి రవి, మేకల పోచయ్య. ప్రధాన కార్యదర్శిగా దావుల శశి, కోశాధికారిగా ఆరెపెల్లి మహేశ్, ప్రచార కార్యదర్శులుగా గాజుల మధునయ్య, ఓరగంటి కొమురయ్య, సలహాదారులుగా బిరుదుల నరేశ్, ఆరెపెల్లి రాజేందర్, బిరుదుల రమేశ్, చిన్నయ్య, దావుల రవి, వంశీ, సురేశ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడతామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దావుల లక్ష్మణ్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఇంజినీర్స్ అసోసియేషన్ కార్యవర్గం

మెట్‌పల్లి: పట్టణ ప్రైవేట్ సివిల్ ఇంజినీర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శశికుమార్, ప్రధాన కార్యదర్శులుగా శ్యాంసుందర్, రెహమాన్, ఉపాధ్యక్షుడిగా గౌతమ్, జాయింట్ సెక్రటరీగా అశోక్, సంకీర్త్‌గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఇర్ఫాన్, మసూద్ అలీ, కోశాధికారిగా సాయికిరణ్, జాకీర్‌ను ఎన్నుకున్నారు.